www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 5 సెప్టెంబర్ 2023 8 పేజీలు

వైఎస్ఆర్

అన్నమయ్య

ప్రజా వ్యతిరేక విధానాలపై
సమర భేరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న అధిక భారాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం అన్నమయ్య, వైఎస్ఆర్ కడప జిల్లాల్లో సమరభేరి నిర్వహించారు. ఆయా మండల కేంద్రాల్లోని తహశీల్దార్ కార్యాలయాల వద్ద ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ధర్నాల ద్వారా ప్రభుత్వాలపై వ్యతిరేకతను వెల్లడించారు. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసరాలు, పెట్రోల్, డిజిల్, గ్యాస్ ధరలు, రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న పన్నులపై తమ నిరసనను వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో వైసిపిని ఓడించాలని సిపిఎం పెద్ద ఎత్తున నినాదాలు చేసింది.

తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా

వార్త లోపలి పేజీల్లో

చర్చించేనా!

- సా..గుతున్న నగర రహదారుల విస్తరణ
- ఉక్కు పరిశ్రమ పనుల్లో కొరవడిన పురోగతి
- అన్నమయ్య నిర్వాసితులకు స్వాంతనేదీ?
- 'కొప్పర్తి' పైప్‌లైన్ ఏర్పాటు ఎప్పుడో?!
- నేడు జడ్‌పి సర్వసభ్యసమావేశం

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంపై అందరి దృష్టి నిలిచింది. ఉమ్మడి జిల్లాలోని కరువు కరాళ నృత్యం చేయడం దగ్గర నుంచి జిల్లా ప్రగతి ఏళ్ల తరబడి సాగుతున్న నేపథ్యం అందరికీ తెలిసిందే. కడప నగర రహదారుల విస్తరణ దగ్గర నుంచి రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ భవన నిర్మాణ పనులు, ఆర్కిటెక్షర్ యూనివర్శిటీ ఏర్పాటు, ఉక్కు పరిశ్రమ పనుల్లో పురోగతి, కొప్పర్తి పైప్‌లైన్ పనుల నత్తనడక సాగుతున్న తీరుపై ప్రశ్నించడం కరువైంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ప్రతిపక్ష టిడిపి నుంచి పాలక పక్ష తప్పిదాలను నిలదీసే అవకాశాలు సన్నగిల్లిన నేపథ్యంలో సమగ్ర చర్చ దేవతావస్త్రంలా మారిన నేపథ్యంలో మంగళవారం జిల్లా పరి షత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో కథనం..

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

కడప, అన్నమయ్య జిల్లాల్లో కరువు కరాళ నృత్యం చేస్తోంది. పదేళ్లలో ఎన్నడూ లేని రీతిలో క్షామ పీడిత పరిస్థితులు నెలకొనడం ఆందోళన కలిగిస్తోంది. కడపలో ఆరు రహదారుల విస్తరణ ఏళ్ల తరబడి సా...గుతోంది. కడప నగరంలోని ముంపు 2లో

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్‌పి 4లో

వెలిగల్లు నుంచి నీరు విడుదల 8లో

జీతాలివ్వకుండా..
సన్మానాలా?

యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు విజయకుమార్

ప్రజాశక్తి - బద్వేలు

ఉపాధ్యాయులకు జీతాలివ్వకుండా వేధిస్తూ, మరోపక్క ఉపాధ్యాయ దినోత్సవం రోజున ఉపాధ్యాయులకు సన్మానాలు చేయడమేంటని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షుడు మాదన విజయ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం సాయంత్రం బద్వేలులోని స్థానిక ఎన్‌జిఒ హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బదిలీ, ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు మూడు మాసాలుగా రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లించడం లేదని విమర్శించారు. క్యాడర్ స్ట్రెంత్ అప్డేషన్ పేరుతో మూడు నెలల నుంచి ఉపాధ్యాయులకు జీతాలు 2లో

సమావేశంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ మరియు టీచర్స్ డే శుభాకాంక్షలు

"ప్రతి అక్షరం - ప్రజల పక్షం"
అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా
వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు,
ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా
నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,సిబ్బందికి,
రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు
ఇవే మా హార్థిక శుభాకాంక్షలు.
మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయుని
ఉపాధ్యాయులకు టీచర్స్‌డే శుభాకాంక్షలు

సరస్వతి మందిరం
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
కల్లూరు,
అన్నమయ్య జిల్లా.

మొదటి పేజి తరువాయి

చర్చించేనా!

ప్రాంతాల సంరక్షణకు ఉద్దేశించిన స్ట్రోమ్ డ్రెయిన్ పనుల్ని నిధుల కొరత వెక్కిస్తోంది. ఖరీఫ్ సీజన్ ముగియనున్న నేపథ్యంలో నాలుగింట ఒక వంతు మాత్రమే సాగుకు పరిమితం కావడం ఆందోళన కలిగిస్తోంది. కెసి కెనాల్‌కు నీటి విడుదలపై స్పష్టత కొరవడింది. రబీ సీజన్‌లో పంటల సాగులో కీలకమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల కొరత తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా చర్చించాల్సి ఉంది. అన్నమయ్య, గండికోట నిర్వాసితుల మొర, పింఛా, ఎల్‌ఎస్‌పి గేట్ల మరమ్మతులు, సర్వరాయసాగర్, బ్రహ్మసాగర్, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పరిధిలోని లింగాల కాల్వ లీకేజీ, యురేనియం పైప్‌లైన్ పనుల పురోగతిపై ప్రధానంగా దృష్టి సారించాల్సి ఉంది. ముఖ్యమంత్రి జగన్ నిర్వాసితులను ఆదుకుంటామని హామీనిచ్చారు. ఇప్పటికీ హామీలో ఆశించిన పురోగతి కనిపించ లేదు. పింఛా, ఎల్‌ఎస్‌పి గేట్లకు మరమ్మతులు, సర్వరా యసాగర్, బ్రహ్మసాగర్ లీకేజీల పరిష్కారం, యర్రబల్లి -పార్నపల్లి పైప్‌లైన్ పనుల్లో ఆలస్యం కారణంగా యురేనియం నిర్వాసిత గ్రామాలకు తాగునీటి సమస్య ఎప్పటికి పరిష్కారమవుతుందో సమాధానం రాబట్టాల్సి ఉంది. ప్రతి ఏటా వర్షాకాలంలో వచ్చే వరదల నుంచి కడప ముంపు ప్రాంతాల పరిరక్షణపై దృష్టి సారించాల్సి ఉంది. గండికోట నిర్వాసితులకు రూ.ఏడు లక్షల పరిహారానికి అదనంగా మరో రూ.మూడు లక్షలను అందిస్తామని ఇచ్చిన హామీని నిలుపుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తుండడం ఆందోళన కలిగిస్తోంది. కడప జిల్లా జీవనాడిగా మారిన ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేయడం సరే, పనుల పురోగతి కనిపించడం లేదు. జెఎస్‌డబ్ల్యూ సంస్థ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు పనులను ప్రారంభించారు. ఇప్పటి వరకు ఆశించిన పురోగతి కనిపించలేదు. కొప్పర్తిలో పరిశ్రమలకు అవసరమైన రూ.150 కోట్ల నీటి సరఫరా పైప్‌లైన్ ఏర్పాటు ప్రక్రియ ఎప్పటికి పూర్తవుతుందో తెలియడం లేదు. ఫలితంగా జిల్లా యువతకు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు వలసలు వెళ్తున్న సంగతి తెలి సిందే. ఇప్పటికైనా జిల్లా పరిషత్ పాలకవర్గం జిల్లా సమగ్రాభివృద్ధి అర్థ వంతమైన చర్చ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పడంలో సందేహంలేదు.

జీతాలివ్వకుండా..

చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని ఆరోపించారు. ఉపాధ్యాయులను ఏదో ఒక రకంగా వేధించడం రాష్ట్ర ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. మూడు మాసాలుగా జీతాలు చెల్లించకపోతే ఉపాధ్యాయులు ఎలా జీవించాలో ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. ఇంటి అద్దె, బ్యాంకు వ్యక్తిగత, గృహ రుణాల కంతులు చెల్లించలేక ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వ వైఖరి వల్ల బ్యాంకు రుణాల కంతులు చెల్లించలేక డీఫాల్టర్స్‌గా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీ, ఉద్యోగోన్నతి పొందిన ఉపాధ్యాయులకు జీతాలివ్వాలని ఆందోళన చేస్తుంటే స్పందించకపోవడం దారుణమని వాపో యారు. ఉపాధ్యాయులందరికీ జీతాలు చెల్లించకపోవడం కక్ష సాధింపులో భాగం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తన వైఖరిని విడనాడి ఉపాధ్యాయులకు తక్షణం జీతాలు చెల్లిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు యస్. శశిధర్ కుమార్, గోపవరం మండల అధ్యక్షుడు వీరదాసరి క్రిస్టఫర్ పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరభేరి

ప్రజాశక్తి - కడప అర్బన్

ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ సామాన్య మధ్య తరగతి ప్రజలను ఇబ్బందులు పెడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాల్సిన అవసరమెంతైనా ఉందని, పన్నులు, అధిక భారాలు మోపుతున్న బిజెపి, వైసిపిని వ్యతిరేకించి దేశాన్ని, రాష్ట్రాన్ని కాపాడలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ విగ్రహం ఎదుట దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి గడిచిన తొమ్మిది సంవత్సరాల పరిపాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానమూ నెరవేర్చలేదని వాపోయారు. జీరో బ్యాంక్ అకౌంట్ కల్గిన ప్రతి ఒక్కరికీ నల్లధనంలో నుంచి రూ.15 లక్షలు జమ చేస్తానని చెప్పి మరీ మరిచారని వాపోయారు. ప్రతి సంవత్సరమూ కోటి మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని చెప్పి ఉన్న ఉద్యోగాలు ఊడగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ తొమ్మిదేళ్ల పాలనలో ప్రతి గ్యాస్ బండ పైన రూ.900 పెంచి ఎన్నికల ముందు రూ.200 తగ్గించి తగ్గించినట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. **చింతకొమ్మదిన్నె :** మండలంలో వర్షాభావ పరిస్థితులతో వేసిన పంటలు ఎండిపోయాయని నష్టపోయిన రైతులకు ఇ- క్రాఫ్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.దస్తగిరిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య మండల కార్యదర్శి చిన్న సిద్దయ్య పాల్గొన్నారు. **పెండ్లిమర్రి :** పెండ్లిమర్రి, వెల్లటూరు గ్రామాలకు చెందిన ఎస్‌సి, ఎస్‌టిలకు ఇళ్ల స్థలాలు, సాగు భూములకు పట్టాలివ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు శ్రీనివాసులు, మల్లేష్, సుంకమ్మ, నందిని, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఉత్తయ్య, బాల గంగయ్య, లక్ష్మీనరసయ్య, తిరుపతయ్య, లక్ష్మమయ్య, గంగయ్య, ఓబులేసు పాల్గొన్నారు. **ఒంటిమిట్ట :** అధిక ధరలు, విద్యుత్ భారాలు, పన్నుల పెంపు వంటి వాటిని నిరసిస్తూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం నాయకులు ధర్న చేపట్టారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రసాదు, నరసింహులు, సాంబయ్య, లక్ష్మీనారాయణ, రాజు, మహిళలు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల :** మోడీ సర్కారు రెండోసారి గద్దెనెక్కిన తర్వాత కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఉద్యోగాల ఊసే లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు షేక్ గౌసియాబేగం, వరలక్షుమ్మ, కుసులూరు రవి, రత్నం, నజీర్, మున్నీ, లూర్దుమేరి, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. **ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్):** కేంద్ర ప్రభుత్వం తన అసమర్థ పాలనతో నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని సిపిఎం నాయకులు సత్యనారాయణ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ముంతాజ్ బేగం ,మహిళా సంఘం కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, భానుమతి, సర్వేశ్వరీ, లక్ష్మీదేవి, రాములమ్మ, చెన్నారెడ్డి, బాబు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సానా గోవింద్ స్వామి, ఎర్రంపల్లి అజయ్, భాస్కర్, నాయకులు శీను, రమణ రాజశేఖర్, రమేష్ పాల్గొన్నారు. **బద్వేలు :** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పెరిగిన నిత్యవసర వస్తువులను తగ్గించాలని, గ్యాస్, పెట్రోల్ రేట్లు తగ్గించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కె.శ్రీను, సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు చాంద్ బాషా , పట్టణ కమిటీ సభ్యురాలు మోక్షమ్మ, ఆనంతమ్మ, సిఐటియు నాయకులు రమణ, రాజగోపాల్, సభ్యులు నాగార్జున, షరీఫ్, సురేంద్ర, బాలగురయ్య, గురుదేవి, రవికుమార్, శాఖా కార్యదర్శులు బాబయ్య, చిన్నయ్య, ఐద్వా నాయకులు రత్నమ్మ, గౌతమి , బాలమ్మ, మస్తాన్ బీ, కళావతి, దేవి పాల్గొన్నారు. **జమ్మలమడుగు రూరల్ :** ప్రజలపై పన్నుల భారాలు వేస్తున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి విధానాలపై పోరాడాలని సిపిఎం పట్టణ కార్యదర్శి వీరనాల శివ నారాయణ పిలుపునిచ్చారు. ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ కుమార్, సిపిఎం నాయకులు దాసు, ప్రసాద్ రెడ్డి, మైలవరం మండల కార్యదర్శి కొండయ్య, లక్ష్మి నారాయణ, సంజీవ రాయుడు, గొరిగే.కృష్ణ, శేషయ్య, సుభహన్, రాఘవ, సూరి, శంకర్, ప్రజలు పాల్గొన్నారు. **మైదుకూరు :** అధిక ధరలు, కరెంటు ఛార్జీలు తగ్గించాలని, నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కోరుతూ మైదుకూరు తహశీల్దారు కార్యాలయాల ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహశీల్దార్ అనురాధ కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

మీతోనే మీరు పోటీపడాలి

ప్రజాశక్తి - కడప సిటీ

వైద్యశాస్త్ర విద్యార్థులు మీతోనే మీరు పోటీపడి విద్యార్జన, వైద్య సేవల్లో పోటీ పడినప్పుడే అద్భుత ఫలితాలు సాకారమవుతాయని ప్రభుత్వ సర్వజన వైద్యకళాశాల ప్రిన్సిపిల్ డాక్టర్ ఎ.సురేఖ పేర్కొన్నారు. సోమవారం జిఎంసి కళాశాల సమావేశ హాలులో జిహెచ్ఎంసి డిప్యూటీ సూపరింటెండెంట్ సురేష్‌రెడ్డి, సీనియర్ డాక్టర్ నాయక్‌తో కలిసి 2023 వైద్య ప్రవేశ పరీక్షల్లో సీట్లు పొందిన విద్యార్థుల తరగతుల ప్రారంభోత్సవ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను దృష్టిలో పెట్టుకుని విద్యాబ్యాసం సాగించాలన్నారు. గత మూడేళ్ల కిందట కరోనా స్వైరవిహారం చేసిన సమయంలో వైద్యులు ప్రాణాలకు తెగించి సేవలు అందించిన సంగతిని గుర్తు చేశారు. ఇటువంటి క్లిష్టమైన పరిస్థితులు ఉత్పన్నమైనప్పుడు సాహసం, తెగువ, సమయస్ఫూర్తి కనబరిచి వైద్యసేవలు అందించాల్సిన అవసరం ఉంటుందన్నారు. అంతకు ముందు నూతన సంవత్సర విద్యార్థులకు 2021 సంవత్సరం బ్యాచ్ సీనియర్ విద్యార్థులను పరిచయం చేశారు. పలువురు సీనియర్ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు. మెడికల్ కళాశాలల్లో సాధారణంగా ర్యాగింగ్ ఉంటుందని భయపడుతుంటారని చెప్పారు. కడప జిఎంసి కళాశాలలో ర్యాగింగ్ ఆనవాళ్లే లేవని, హాయిగా చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం జిఎంసి కళాశాల డిడి అధ్యక్షతన ఆయా విభాగాలకు చెందిన అసిస్టెంట్, అసోసి యేట్ ప్రొఫెసర్లు, ట్యూటర్లను పరిచయం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెడిసిన్ ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించడం ఆషామాషీ వ్యవహారం కాదని, అటువంటి కఠిన పరీక్షలను అధిగమించి వచ్చిన మీకు అందరికీ స్వాగతం పలుకుతున్నామని చెప్పారు. కార్యక్రమంలో జిఎంసి కళాశాలకు చెందిన పలువురు ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ మెడిసిన్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సహకారంతోనే పర్యాటకాభివృద్ధి

కడప అర్బన్ : ప్రభుత్వ సహకారంతోనే పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని పర్యాటక పితామహులు సిద్ధవటం సీతారామయ్య అన్నారు. సోమవారం పాత కలెక్టరేట్‌లోని ఇంటాక్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 2007లో వైఎస్ఆర్ రాష్ట్ర మంతటా పర్యాటక రంగానికి బలమైన పునాదులు వేశారని చెప్పారు.

స్నేహభావంతో మెలగాలి

కడప అర్బన్ : విద్యార్థులు నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యలో తోటి సహచరులతో స్నేహభావంతో మెలగాలని, కళాశాలలోని వనరులను సద్వినియోగం చేసుకుని అంకితభావంతో మెలగాలని జిఎన్‌డి సొల్యూషన్స్ సిఇఒ వెంకటశివారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల కల్చరల్ విభాగం వారి ఆధ్వర్యంలో 2023 -24 వ విద్యా సంవత్సరంలో 44 వ బ్యాచ్ వివిధ బ్రాంచ్‌లలో ప్రవేశం పొందిన బి.టెక్ ఫ్రెషర్స్‌కు కళాశాలలోని సభా సమావేశ మందిరంలో సోమవారం ఓరియంటేషన్ కార్య క్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సిఇఒమాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాల మేరకు నాలుగేళ్ల ఇంజినీరింగ్ విద్యను దిగ్విజయంగా పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో 44 వ బ్యాచ్ ప్రవేశం పొందిన విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, ట్రెజరర్ కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపల్ డాక్టర్ విఎస్ స్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ పి. ప్రేమ్ కుమార్, హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ లీనా రాస్తాపూర్, వివిధ విభాగాల హెచ్ఒడిలు, డీన్లు,ప్రోగ్రాం కన్వీనర్ బి.వీర శంకర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యువెలర్స్ షోరూం ప్రారంభం

కడప : నగరంలోని వైవి స్ట్రీట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఎకె గోల్డ్ షోరూంను సోమవారం వైసీపీ కడప అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ నేత, రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాపార రంగంలో రాణించాలంటే నాణ్యత, నమ్మకం చాలా ముఖ్యమని అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, వైసిపి నాయకులు, ఏకే గోల్డ్ షోరూం యాజమాన్యం, బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

వైస్ ఎంపిపి-2గా శ్రీనివాసులు

ప్రజాశక్తి-గాలివీడు

వైస్ ఎంపిపి-2 శ్రీనివాసులు

స్థానిక ఎంపిడిఒ సభా భవనంలో గాలివీడు రెండవ వైస్ ఎంపిపికి ఎన్నిక జరగగా గోరాన్‌చెరువు ఎంపిటిసి సభ్యుడు గాలి శ్రీనివాసులును వైస్ ఎంపిపి-2గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎంపిడిఒ శేఖర్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివా సులు మాట్లాడుతూ తనను రెండవ వైస్ ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి, ఎంపిపి ప్రభావతమ్మ, వైస్ ఎంపిపి మిట్టపల్లి యధు భూషణ్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. గోరాన్ చెరువు సర్పంచ్ దీప్తి, మాజీ ఎంపిటిసి చిన్నరెడ్డి బ్రహ్మానందరెడ్డి, వెంకటాద్రి, ఎంఎ ీ టిసి సభ్యుల సహకారం మరువలేనిదన్నారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తానని చెప్పారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు భద్రత నియమాలను పాటించాలని ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండల కేంద్రమైన కలకడ పోలీస్ స్టేషన్ ఎదుట వాహనాలను తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలని, వాహనములకు సరైన రికార్డులు కలిగి ఉండాలని పేర్కొన్నారు. తనిఖీలలో భాగంగా టెంపో వాహనంలో అధిక ప్రయాణికులను తరలించడంపై గమనించి వారికి అపరాధ రుసువులు విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి ద్విచక్ర వాహనాలు నడిపే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు..మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ప్రజాశక్తి-వీరబల్లి

మహిళా స్వయం సహాయక సంఘాలు ఇచ్చే శిక్షణలో ఆర్థిక విధానాలు, జవాబుదారీతనం, సామర్థ్యాలను పెంపొందుతాయని రాయచోటి ఏరియా కో-ఆర్డినేటర్ కొండా శ్రీనివాసుల్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ క్రాంతిపథం కార్యాలయంలో జరిగిన స్వయం సహాయక సంఘాల, గ్రామ, మండల సమాఖ్యల ఆర్థిక విధానంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. పొదుపులు, రుణాలు, బీమా, పెన్షన్, ఆదాయ వ్యయాలు, ఆడిట్ మొదలగు విషయాలపై అవగాహన కల్పించారు. ఆర్థిక వ్యవహారాలను పుస్తకాలలో నమోదుచేయడం, జమా ఖర్చులు సమావేశాలలో తీర్మానించడం, తదితర అంశాలపై పూర్తి అవగాహన కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిఎం ఖాదర్‌వలి, డిఆర్‌డిఎ సిబ్బంది పాల్గొన్నారు.

8న మండల స్థాయి క్రీడా పోటీలు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

ఈనెల 8న మండల స్థాయి పాఠశాలల క్రీడలను నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కెఎస్ఎన్ మూర్తి, మండల పాఠశాలల క్రీడల కోఆర్డినేటర్ ఎం.భద్రయ్య సంయుక్త ప్రకటనలో తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈనెల 8న రెడ్డివారిపల్లె వద్ద ఉన్న ఆదర్శ పాఠశాల క్రీడా మైదానంలో పాఠశాలల క్రీడల వారి ఆధ్వర్యంలో 14 నుంచి 17 సంవత్సరాల లోపు విభాగాలలో బాల, బాలికలకు కబడ్డీ, వాలీబాల్, త్రో బాల్, టెన్నికాయిట్ వంటి క్రీడాంశాలలో మండల స్థాయిలో క్రీడలను నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని పాఠశాలలోని ఆసక్తి కలిగిన విద్యార్థులు క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం 'చింతల'

ప్రజాశక్తి-కంభంవారిపల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేరొన్నారు. మండలంలోని కెవి పంచాయతీ కుమ్మరపల్లిలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ఉత్సాహంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలలో మౌలిక సదుపాయాలు, భోజన వసతులు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగి సంక్షేమ ఫలాలు రాకుంటే స్థానిక సచివాలయాలలో సంప్రదించాలని కోరారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సంక్షేమ ఫలాలు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సిఎం జగన్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంక్షేమ పాలన కోసం మరోమారు వైసిపిని ఆదరించి ముఖమంత్రిగా మరల జగన్మోహన్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జడ్‌పిటిసి గజ్జల సతీష్‌రెడ్డి, సర్పంచ్ ఎర్ర మరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్లయ్య, సీనియర్ నాయ కులు ఎర్రమరెడ్డి, నాగ సిద్ధారెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

గడప గడపకూ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ పరిధిలోని చింతమేకలపల్లిలో రూ.5 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే చింతల రామచంద్రరెడ్డి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జివి. శ్రీనాథరెడ్డి, మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, జడ్‌పిటిసి గజ్జలశృతి, సీన్‌రెడ్డి, ఎంపిపి ఈశ్వరమ్మ, సీనియర్ నాయకులు సికె ఎర్రంరెడ్డి, సర్పంచ్ రమణమ్మ, మైనార్టీ నాయకులు పఠాన్, సైపుల్లా పాల్గొన్నారు.

సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి : ఎంపిపి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి

అధికారులు, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో మండలాభివృద్ధికి కృషి చేద్దామని ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మంది రంలో ఎంపిపి ఆధ్వర్యంలో ఎంపిడిఒ మల్లీశ్వరి అధ్యక్షతన సోమవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపిపి రాజేంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటు పడాలని కోరారు. మండలంలో వర్షాలు పడక ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు నీటి సమస్య పైన దృష్టి పెట్టి సమస్య లేకుండా చేయాలన్నారు. స్కీం బోర్లు ఎక్కడైనా రిపేరు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత ఉండి ఎవరికైనా అందకపోతే అటువంటి వారిని గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందేటట్లు చూడాలని అధికారులను ఆయన కోరారు. ట్రాన్స్ కో అధికారులు రైతులకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మట్లి సర్పంచ్ నాగార్జున చారి మాట్లాడుతూ గతంలో ప్రజల కోసం మంచినీటి సమస్య తీర్చుటకు జెజెఎం నిధుల కింద బోర్లు వేయడం జరిగిందన్నారు. వాటికి ఇంతవరకు విద్యుత్ సౌకర్యం కల్పించలేదన్నారు. ఇప్పటికైనా సంబం ధిత అధికారులు స్పందించి తాగునీటి బోర్లకు విద్యుత్ సౌకర్యం కల్పించి నీటి సమస్య లేకుండా చూడాలని అధికా రులకు కోరారు. ఎంపిడిఒ మల్లీశ్వరి మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పైన వచ్చిన ప్రజలకు క్షుణ్ణంగా వారిని విచారించి వారి సమస్యలు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో స్ట్రీట్ లైట్ సమస్యలు ఏమైనా ఉంటే రిపేర్ చేస్తామన్నారు. స్ట్రీట్ లైట్ దగ్గర ఆన్ ఆఫ్ స్విచ్ ఏర్పాటు చేస్తే విద్యుత్‌ను ఆదా చేయుచున్నారు. వంగిమళ్ళ, దిగురాచపల్లి, పంచాయతీ ప్రజలు తాగునీటి బోరులో ఫ్లోరైడ్ ఉందని అవి తాగితే కీలు నొప్పులు మోకాలు నొప్పులు వస్తున్నాయని ఆమె దృష్టికి తీసుకెళ్లారు. రోళ్లమడుగు నీరు వచ్చే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి తాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. అంతవరకు ఆరో ప్లాంట్ వాటర్ వచ్చే విధంగా చూడాలని ఆర్డబ్ల్యూఎస్‌డిఇని కోరారు. ఎటువంటి అవాంఛనీయుల సంఘటనలు జరగకుండా ఎస్ఐ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లేశ్వరి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, డిటి వెంకటనారాయణ రావు, ఎస్ఐ చంద్రమోహన్ ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌గా వెంకటరత్నం

ప్రజాశక్తి-గాలివీడు

గాలివీడు పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి శేఖర్‌నాయక్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ పదవికి ఎన్నిక నిర్వహించగా వార్డు మెంబర్లు అందరూ వెంకటరత్నంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మిట్టపల్లి లక్ష్మీదేవి, వైస్ ఎంపిపి మిట్టపల్లి యదుభూషణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌కుమార్, తంగాల పెద్ద వెంకటరమణ, చిన్న రమణ, వెంకటసుబ్బయ్య ఉప సర్పంచ్‌ను అభినందించారు.

షేక్ అఖిల ఏకగ్రీవం..

కలికిరి : ఉప సర్పంచ్‌గా షేక్ అఖిల ఏకగ్రీవ ఎన్నికైనట్లు సర్పంచ్ వెంకటరెడ్డి తెలిపారు. గతలో ఉప సర్పంచ్‌గా ఉన్న రామానుజులు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ స్థానంలో అఖిలను ఏకగ్రీవంగా ఎన్ను కున్నట్లు తెలిపారు. ఆమెతో ప్రమా ణ స్వీకారం చేయించారు. ఉప సర్పంచ్ అఖిల మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీకాంత్ పాల్గొన్నారు.

16 మందికి పించన్లు మంజూరు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని పుల్లంపేట పంచాయతీలో సోమవారం పుల్లంపేట సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి, మండల కన్వీనర్ మ ఆధ్వర్యంలో నూతనంగా 16 మందికి నూతనంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అనేక కారణాలవల్ల ఎవరికైనా పింఛను ఆగిపోయి ఉంటే తమ దృష్టికి తీసుకొని వస్తే సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పెన్షన్ పునరుద్ధరణ చేయడానికి ముందుంటానని తెలిపారు. సచివాలయాల్లో ద్వారా ప్రజలు సంక్షేమ పథకాల గురించి తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకి పింఛన్ ఒక వరం లాంటిదని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు. అర్హత కలిగి ఫించన్ రాని వారు సచివాలయంలో సంప్రదించాలని కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయం సిఎం పాలన అందిస్తున్నారని అన్నారు. కార్య క్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వృద్ధులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్న డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్

పథకాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్ తెలిపారు. సోమవారం కొత్తగా మంజూరైన పింఛన్లను వృద్ధులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎల్లవేళలా పేదల పక్షాన ఉండి వారి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. నవరత్నాలు లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరల వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు రియాజ్‌అహ్మద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి-వీరబల్లి

మండల కేంద్రం నలుమూలల నుంచి పేద విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని సోమవారం మండల సర్వసభ్య సమావేశంలో ఎంపిడిఒ మల్లీశ్వరికి విఆర్‌డిఎస్ సురేంద్రరెడ్డి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు నాలుగు వందల మంది విద్యార్థులు హైస్కూల్, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారని వారిని దృష్టిలో పెట్టుకొని బస్సు సౌకర్యం కల్పిం చాలని కోరారు. గతంలో అన్ని గ్రామాలనుంచి బస్సు సౌకర్యం ఉన్న కాల క్రమేణా ఆర్‌టిసి అధికారులు రద్దు చేశారన్నారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచిత బస్సు పాసులు, కన్సెక్షన్ పాసులు ఉన్నా అవి దుర్వినియోగమవు తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ క్రిష్ణయ్య, సానిపాయి సర్పంచ్ నేతి ఆంజనేయులు, ఆర్‌టిసి అధికారి నాయక్ పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సర్వేను పకడ్బందీగా నిర్వహించండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ఓటరు సర్వేని పకడ్బందీగా నిర్వహించాలని నగర పంచాయతీ కమిషనర్ మనోహర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.సోమవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయం నందు ఇంటింటా ఓటరు సర్వే కార్యక్రమంలో భాగంగా నగర పంచాయతీ పరిధిలోని సచివాలయాల బిఎల్‌ఒలు, సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగర పంచాయతీ పరిధిలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించాలన్నారు.ఎవరైనా చిరునామా మారి ఉన్నా, ఇక్కడికి వచ్చినా,మరణించిన తదితర అంశాలను గుర్తించి మార్పులు చేర్పులు బిఎల్‌ఒలు, బిఎల్‌ఎలతో కలిసి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి, నగర పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, బి.కొత్తకోట నగర పంచాయతీ సచివాలయాల విఆర్‌ఒలు, హైదర్, అమర్ నారాయణ, అశోక్ నాయక్,వెల్ఫేర్ మౌలా, మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గురుపూజోత్సవ శుభాకాంక్షలు

ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు

జ్యోతి రామచంద్రబాబు
జిల్లా అధ్యక్షులు,
బహుజన టీచర్స్ యూనియన్.

డాక్టర్ హరికొండయ్య
జిల్లా ప్రధాన కార్యదర్శి,
బహుజన టీచర్స్ యూనియన్.

బండెల రామాంజులు
జిల్లా అసోసియేట్ అధ్యక్షులు,
బహుజన టీచర్స్ యూనియన్.

గూడూరు పెంచలయ్య
జిల్లా అసోసియేట్ అధ్యక్షులు,
బహుజన టీచర్స్ యూనియన్.

మరణించిన పోలీసుల కుటుంబ సభ్యులతో ఎస్‌పి

పోలీసు కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్‌పి

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు అండగా ఉంటామని ఎస్‌పి గంగాధర్‌రావు అన్నారు. మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులతో కలిసి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పోలీసు శాఖలో అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. విధిని ర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. ఏవైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే తనను నేరుగా కలవచ్చునని, తప్పకుండా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం ప్రతి ఒక పోలీస్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి యోగక్షే మాలు, సమస్యలు, వారికి రావాల్సిన ప్రమాద బీమా, ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన , ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన మరియు ఇతర మొదలగు బెనిఫిట్స్ గురించి స్వయంగా అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి డాక్టర్ వి.బి.రాజ్ కమల్, ఎఆర్ డిఎస్‌పి మహబూబ్ బాషా, టౌన్ డిఎస్‌పి, ఎఒఒ కృష్ణుడు, సూప రింటెండెంట్ పి.వి.ప్రసాద్, డిపిఒ, సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

రాయచోటి టౌన్ : రాయచోటి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశా లలో చరిత్ర ఉర్దూ మీడియం, సిరికల్చర్ సబ్జెక్టులు బోధిం చడానికి అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని సోమవారం కళాశాల ప్రిన్సిపల్ ఎం ప్రకాష్ ఒక ప్రక టనలో పేర్కొన్నారు. చరిత్ర ఉర్దూ మీడి యం కోసం పీజీ చదివి అందులో 50 శాతం మార్కులతో పాటు డిగ్రీలో రెం డవ భాష ఉర్దూ చదివి ఉండాలని సిరిక ల్చర్‌కు సంబం ధించి ఎంఎస్‌సి సిరికల్చర్ లేదా ఎంఎస్‌సి బోటనీ, జువాలజీ పీజీ, డిప్లమా సిరికల్చర్ చదివి ఉండాలని కోరారు. ఆసక్తి గలవారు ఈనెల 8న ధ్రువపత్రాలతో కళాశాలలో సంప్రదించాలన్నారు.

'మిట్స్'లో తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం తరగతులను సోమవారం ప్రారం భించారు. కళాశాలలో ఈ ఏడాది 1500 మంది విద్యార్థులు చేరినారని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ అన్నారు. ఆర్ఆర్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వార కనాథ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, మొదటి సంవత్సరం విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో చేరిన విద్యార్థులు తమపై ఉన్న నమ్మకంతో తమ పిల్లలను ఇక్కడ చేర్చిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

అర్జీదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

జెసి ఫర్మాన్ అహ్మద్‌ఖాన్

ప్రజాశక్తి- రాయచోటి

జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమ వారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహించారు. కార్య క్రమంలో జెసి ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఒ సత్యనారాయ ణ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సంద ర్భంగా జెసి మాట్లాడుతూ పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబం ధిత అధి కారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పార దర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంత ృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశం చారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్‌ప, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరిం చాలన్నారు. అనంతరం అర్జీదారుల నుంచి జెసి అర్జీలను స్వీకరి ంచారు సంబంధిత అధికారులకు బదిలీ చేశారు.. స్పందన కార్యక్ర మంలో జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న జెసి ఫర్మన్ అహ్మద్‌ఖాన్

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం :'గడికోట'

సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని బి.యర్రగుడి గ్రామ సచివాలయ నూతన భవనాన్ని ఎంపిపి మద్దిరే వుల సుదర్శన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాధ రెడ్డి, మాజీ ఎంపిపి అంపాబత్తిన రెడ్డెయ్య, సింగల్ విండో అధ్యక్షుడు యర్రమరెడ్డి, సర్పంచ్ రెడ్డెయ్య ,ఎంపిటిసి లక్ష్మీనా రాయణ ,స్థానిక నాయకులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి ప్రారం భించారు. భవన నిర్మాణాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థ ప్రజల ముంగిటకే సేవలు అందిస్తూ భరోసాని స్తోందన్నారు. సచివాలయ అధికారులు, సిబ్బంది , వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుచున్న సచివాలయ వ్యవస్థ ఇతర రాష్ట్రాలు, దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిర్దేశిత సమయం కన్నా ముందుగానే ప్రజలకు సేవలు అందు తున్నాయన్నారు.సచివాలయాల్లో జవాబుదారితనం, పారద ర్శకంగా సేవలు అందుతున్నాయన్నారు.ప్రజల సమ స్యలపై సచివాలయ అధికారులు దృష్టి పెట్టాలని ఆయన సూచిం చారు. మారుమూల గ్రామాలలోని సచివాలయాలకు సైతం ఇంటర్నెట్ సౌకర్యం కల్పించడం జరుగుతోందన్నారు. ముఖ్య మంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ, అభివృద్ధి పథకాలును చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా ఎంపిపిల సంఘం అధ్యక్షులు మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్లు ఎర్రం రెడ్డి, సిద్ధక రామచంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసిం హారెడ్డి, ఎంపిటిసిలు పోలిరెడ్డి సుబ్బారెడ్డి, లక్ష్మీనారాయణ, జగన్మో హన్‌రెడ్డి, సుబ్బరాయుడు, సర్పంచ్‌లు రెడ్డయ్య, జనార్ధన్ రెడ్డి, వెంకటనారాయణరెడ్డి, రమణయ్య, మహేంద్రబాబు, మాజీ ఎంపిటిసిలు రాజేంద్రనాథ్‌రెడ్డి, మాజీ సర్పంచులు కొండా ప్రసాద్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గ్రామీణ ప్రాంతాలలో మహిళలఆర్థిక స్వావలంబన, పేదరిక నిర్మూలన కోసం క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ పనిచేస్తుందని యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ జోనల్ మేనేజర్ లోకేష్, డివిజనల్ మేనేజర్ నాగరాజు పేర్కొన్నారు. సోమవారం మదనపల్లె రూరల్ మండలం సురభి కాలనీలో యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ బ్రాంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మదనపల్లె ఐసిఐసిఐ బ్యాంకు మేనేజర్ ప్రకాశం, హెడిఎఫ్‌సి మేనేజర్ దావూద్ ఖాన్, జోనల్ మేనేజర్ లోకేష్, డివిజన్ మేనేజర్ నాగరాజు, కోలర్ ఏరియా మేనేజర్ ప్రకాష్, బెంగుళూరు ఏరియా మేనేజర్ ఆదినారాయణ హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి నూతన బ్రాంచ్ కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నాటక రాష్ట్రంలో బెంగుళూరు జయనగర్ కేంద్రంగా వినూత మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ దేశ వ్యాప్తంగా 14 రాష్ట్రాలలోని 353 జిల్లాలలో 1786 బ్రాంచ్‌లు కలిగి 44 లక్షల మందికి రుణ సదుపాయం కల్పిస్తామని పేర్కొన్నారు. మహిళ గ్రూపులు ఏర్పాటు చేసి వారికి రుణాలు మంజూరు చేయడం ముఖ్య ఉద్దేశమన్నారు. 14 రకాల రుణాలు వెయ్యి రూపాయల నుండి రూ.20 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తామన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ప్రతిఒక్కరు సేవాభావం అలవ ర్చుకోవాలని ఎంఇఒ త్యాగరాజు తెలిపారు. సోమవారం తంబల్లపల్లి మండలం కన్నె మడుగు మండల పరిషత్ ప్రాథమిక పాఠ శాలలో రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జివి.ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన ఉంటుందని, బాగా చదివి అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలని ఆకాం క్షించారు. కార్పొరేట్ ధీటుగా ప్రభుత్వ పాఠ శాలలో విద్యార్థులకు విద్యను బోధించడం జరు గుతుందన్నారు. విద్యార్థి దశ నుండే సేవ భావం అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్ర కమంలో దాతలు మీనా, కె.వి.బాలాజీలు హెచ్ఎం మధుసూదన్, విద్యార్థుల తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనకు 53 ఫిర్యాదులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక పోలీస్ 'స్పందన' కార్యక్రమాన్ని ఎస్పీ ఆర్ గంగాధర్ రావు సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని వివిధ ప్రాం తాల నుంచి వచ్చిన 53 ఫిర్యాదుదారుల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసు కున్నారు. ఎస్‌పి సమస్యలకు సానుకూలంగా స్పందించి వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రతి ఫిర్యాదుపై సంబందిత పోలీస్ స్టేషన్ల అధికా రులతో వీడియో, టేలి కంఫ్రినేన్స్ ద్వారా ఎస్పీ మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసు కోవాలని, స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రతి పిర్యాదు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని త్వరితగతిన పరిష్కారించాలన్నారు.

దూదేకుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మౌలానా

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా నూర్‌బాషా దూదేకుల ముస్లిమ్ సంక్షేమ సంఘం అధ్య క్షులుగా పాలగిరి మౌలాన ఎన్నిక య్యారని సోమవారం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎస్.బాబా తెలిపారు. ఈ సందర్భంగా మౌలాన మాట్లా డుతూ ఈఎన్నికకు సహక రించిన రాష్ట్ర అధ్యక్షులు, మిగతా నూర్‌బాషా దూదేకుల ముస్లిం సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న నూర్ బాషా దూదేకుల ముస్లిమ్స్ సంక్షేమం కోసం ప్రభు త్వంతో పోరాడి మెరుగైన వసతులు కల్పిం చడం, ద్వారా అలాగే అనేక సమస్యలు నూరు బాషా, దూదేకుల ఇబ్బందులు పడుతున్నారని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

లారీ, బస్సు ఢీ : తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-గాలివీడు

స్థానిక వెలిగల్లు ముంపు గ్రామం లో దుర్గమ్మ గుడి సమీపంలో సోమ వారం సాయంత్రం ఆర్‌టిసి బస్సు లారీ ఢీకొ న్నాయి. ఈ ఘటనలో బస్సు డ్రైవర్ సురేష్ కాలు విరి గింది. పోలీసుల వివరాల మేరకు గాలివీడు వైపు వస్తున్న పల్లె వెలుగు ఆర్‌టిసి బస్సును కదిరి నుంచి తమిళనాడు వెళుతున్న లారీ వెల్లిగల్లు గ్రామం వద్ద ఢీకొటిందని తెలి పారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్‌కు కాలు విర గగా, మిగతా ప్రయాణీకులంతా ఎటు వంటి ప్రమాదం లేకుండా బయ టపడ్డారని చెప్పారు. గాయపడిన డ్రైవర్‌ను 108 వాహనంలో రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవని, వాహన దారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సమరభేరి

రాయచోటి : ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాల్లో నేతలు
అధికారులకు వినతిపత్రాలు సమర్పణ

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, నిత్యాసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్ చార్జీలు తగ్గించాలని, గ్యాస్ సిలిండర్ రూ.400లకు ఇవ్వాలని, ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకీ పెంచుకుంటూ పోతుందని, గ్యాస్ సిలిండర్ ధర రూ.450ల నుండి రూ.1150లకు పెంచిదన్నారు. ఎన్నికల ముందు రూ.200 తగ్గించి గొప్పగా చెప్పుకుంటున్నదని విమర్శించారు. అధికారంలోకి రాగానే సంవత్సరానికి 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని మోడీ చేసిన ఎన్నికల వాగ్దానం నీటిపై రాతలుగా మారాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు అన్నం పెడుతున్న ఉపాధి హామీ పథకానికి నిధులు కత్తిరిస్తుందని, వచ్చే అరకొర నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి దాసోహం అంటూ బిజెపి తెచ్చిన 2020 విద్యుత్ సవరణల చట్టం ద్వారా వైసిపి ప్రభుత్వం ట్రూ ఆఫ్, సర్దుబాటు పేర్లతో విద్యుత్ ఛార్జీలు విపరీతంగా పెంచి ప్రజల నడ్డి విరుస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వెంకటేశ్, నాగరాజు, రఘునాథ్, అంజాద్ ఖాన్, అశోక్, రమణ పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ ఛాంద్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. **రాయచోటి టౌన్ :** అధిక ధరలు, నిరుద్యోగం, పెరుగుతున్న విద్యుత్ చార్జీల నివారణకు విద్యుత్ రంగాన్ని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు తెలిపారు. తాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్రం విధిస్తున్న షరతులకు తలొగ్గి రాష్ట్రం ఇష్టం వచ్చినట్లు భారాలు మోపుతోందన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం డిప్యూటి తాశీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.నాగబసిరెడ్డి, ఫయాజ్, ఓబులేసు, గంగయ్య, అనిల్, మాధవి, రెడ్డెయ్య పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిత్యావసర ధరలు తగ్గించి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవికుమార్ డిమాండ్ చేశారు. తహశీల్దార్ కార్యాలయం ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ సుబ్రహ్మణ్యంరెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమణ, నాయ కులు సతీష్, సిఐటియు నాయకులు ఓబయ్య, లక్ష్మీదేవి, ప్రసాద్, సునీల్ రమణయ్య, సుబ్ర హ్మణ్యం, భాష పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల్ని నివసిస్తూ తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్, సిపిఎం మండల శాఖ కార్యదర్శి లింగాల యానాదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ శివయ్య, నాయకులు పులగంటి శ్రీనివాసులు, ముత్యాల శ్రీనివాసులు, విజయ్, శంకర్ రాజు, కెవిపిఎస్, మండల కార్యదర్శి ఎన్.పెంచలయ్య, కె కేశవులు, ఆనంద్, దేసయ్య నర్సింలు, నాగరాజు, వంశీకృష్ణ, ప్రసాదు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆవలంభిస్తున్న విధానాలతో దేశ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం పిటిఎం మండల కార్యదర్శి మావిళ్ల వెంకటాచలపతి విమర్శించారు. తహశీల్దార్ విద్యాసాగర్‌కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **సంబేపల్లె :** పెంచిన ధరలను తగ్గించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఎస్.రామచంద్ర, వలి, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు. తహశీల్దార్ మహేశ్వరి బాయ్‌కి వినతి పత్రం అందజేశారు.

ఆగని ఇసుక తవ్వకాల దందా

- ఎస్‌టి సెల్ అధ్యక్షులు రవికుమార్

వేంపల్లె :వైసిపి ప్రభుత్వం పాలనలో ఆక్రమ ఇసుక రవాణా దందా ఆగడం లేదని కడప పార్లమెంటు ఎస్‌టి సెల్ అధ్యక్షుడు మేదర రవికుమార్ ఆరోపించారు. కుప్పాలపల్లె రహదారిలో ఉన్న ఇసుక డంపింగ్‌ను సోమవారం ఆయన టిడిపి కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. అనంతరం రవికుమార్ విలేకరులతో మాట్లాడుతూ పాపాగ్ని నది నుంచి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లు, టిప్పర్లతో తరలించి కుప్పాలపల్లె రహదారిలో భారీ ఎత్తున వైసిపి నాయకులు డంప్ చేశారన్నారు. ఇసుకను పక్క రాష్ట్రాలకు తరలిస్తూ వైసిపి నాయకులు దోచుకుంటున్నారని విమర్శించారు. ఎక్కువ సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లు పాపాగ్ని నది నుంచి ఇసుకను దోచుకెళుతున్నారని తెలిపారు. కుప్పాలపల్లి రహదారిలో ఉన్న ఇసుక క్వారీ కొండలను తలపించేలా ఉందన్నారు. ఇప్పటికే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమ ఇసుక తవ్వకాలను అరికట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్‌టి సెల్ ఉపాధ్యక్షుడు రాజా నాయక్, పులివెందుల నియోజకవర్గం ఎస్‌టి సెల్ అధ్యక్షుడు పెంచలయ్య, దేవేంద్ర, హరి, గంగాధర్ పాల్గొన్నారు.

ఆర్థిక క్రమశిక్షణపై మోడీ చెప్పడం శోచనీయం

వేంపల్లె : రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని ప్రధాని నరేంద్రమోడీ చెప్పడం హాస్యాస్పదమని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలకు చెప్పే ముందు కేంద్ర ప్రభుత్వం తన ఆర్థిక క్రమశిక్షణ పాటించాలని సూచించారు. మోడీ పాలనలో భారత్ అప్పులపాలైందన్నారు. 1947 నుండి 2014 వరకు 67 సంవత్సరాల్లో పండిట్ నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు 13 మంది ప్రధాన మంత్రుల కాలంలో కేంద్ర ప్రభుత్వ రూ.46 లక్షల కోట్లు అప్పు చేస్తే... 2014 నుండి 2023 వరకు మోడీ ప్రభుత్వం రూ.109 లక్షల కోట్లు అదనపు అప్పు చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వాలు ఆర్థిక క్రమశిక్షణ పాటించి సంపాదించి పెట్టిన ప్రభుత్వ, ప్రభుత్వ రంగాల ఆస్తులను మోడీ ప్రభుత్వం అమ్మకాలకు పెట్టడం ఆర్థిక క్రమశిక్షణా అని తులసిరెడ్డి ప్రశ్నించారు. దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగిందన్నారు. 14 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయన్నారు. సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్ మండి పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మాటలకు, చేతలకు పొంతన లేకుండా ఉందన్నారు.

మండలాభివృద్ధికి సహకరించండి : ఎంపిపి

కాశినాయన : మండలాభివృద్ధికి అందరూ సహకరించాలని కాశినాయన మండల అధ్యక్షురాలు నల్లేరు పోలమ్మ పేర్కొన్నారు సోమవారం మండల కేంద్రమైన నర్సాపురంలోని ఉపాధి హామీ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమెతోపాటు జడ్‌పిటిసి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క అధికారీ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఏ గ్రామంలోనూ ప్రజలకు ఏ సమస్య రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారుల దేనని వారు తెలిపారు. ఎంపిడిఒ మైథిలీ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలోనూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి పని చేయాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఒ చంద్రహాస్ రెడ్డి, తహశీల్దార్ రామచంద్రుడు, ఐసిడిఎస్ సిడిపిఒ లక్ష్మి, ఇఒపిఆర్‌డి ముజఫర్ రహీం, హౌసింగ్ జెఇ బాల్‌రెడ్డి, ఎంఇఒ నిర్మల, ఇటుకలపాడు పశువైద్యాధికారి అశోక్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య ఆచారి, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, గురుబ్రహ్మం, పిచ్చిరెడ్డి, బాలగుయ్య, తిరుపాల్ పాల్గొన్నారు.

కంప్యూటర్ విద్యను అభివృద్ధి చేయాలి

కడప : కడప కేంద్రీయ విద్యాలయంలో కంప్యూటర్ విద్యను మరింతగా అభివృద్ధి పరచాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం ఉదయం జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెవిలో 30 కంప్యూటర్లు, ఇంటర్నెట్ కలిగిన ల్యాబ్ ,ముగ్గురు కంప్యూటర్ టీచర్‌లున్నారని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో థియరీ, ప్రాక్టికల్ వసతులు మెరుగు పరచాలని కోరారు. 2019 కరోనా పరిస్థితులలో విద్యార్థులు చదువులో వెనకపడ్డారని, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉన్నత ఫలితాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో జితేంద్ర, రమేష్ బాబు, సంజీవరెడ్డి,దుర్గా ప్రసాద్, సిద్దార్థ, సూరి ఉన్నారు.

ప్రజాసేవలో ముందుంటాను

పోరుమామిళ్ల టౌన్ : ప్రజాసేవలో ముందుంటానని టిడిపి నియోజకవర్గ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ పేర్కొన్నారు. శని, ఆదివారాల్లో కురిసిన భారీ వర్షాలకు పట్టణంలోని రోడ్లు, వీధులు, మార్కెట్లు, బస్టాండు, వర్షపు నీటితో జలమయమై చెరువులను తలపిస్తూ జన జీవనానికి ఆటంకంగా మారడంతో ఆయన స్పందించి తన సొంత డబ్బులతో ఆటంకాలను తొలగించారు. జెసిబితో రహదారులపై ఉన్న నీటిని, కూలీల సాయంతో కాల్వలోని చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడైనా సమస్యలుంటే వెంటనే పరిష్కరిస్తామని చెప్పారు.

దళితులకు రాజ్యాధికారం కావాలి

కడప : దళితులకు రాజ్యాధికారం కావాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గొర్ల అరుణ్ కుమార్ అన్నారు. సోమవారం కడప నగరంలోని వైఎస్ఆర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితుల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నామంటూ చెబుతూనే సబ్ ప్లాన్ నిధులు కాజేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విపిసి డిడిగా డాక్టర్ రంగస్వామి

కడప అర్బన్ : కడప వెటర్నరీ పాలి క్లినిక్ డిప్యూటీ డైరెక్టర్ గా డాక్టర్ కె.రంగస్వామి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన అసిస్టెంట్ డైరెక్టర్‌గా కమలాపురం పశువైద్యశాలలో పనిచేశారు. ఉద్యోగోన్నతిపై కడపకు వచ్చారు. సోమవారం కార్యాలయ ఏడీ డాక్టర్ ఎం.వి. సుబ్బారాయుడు, డాక్టర్ ఓ ఎల్. నేతాజీ, జేవివో నంద్యాల రాజశేఖర్, విఎల్ఒ శివ లక్ష్మమ్మ, షాహిద్ బేగం, రమేష్, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్శిటీ కన్వెన్షన్‌ను జయప్రదం చేయండి

కడప అర్బన్ : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర యూనివర్శిటీ విద్యార్థుల కన్వెన్షన్ జయప్రదం చేయాలని రాష్ట్ర నాయకులు ఎం.ఆర్. నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం వైవీయూలో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ రాష్ట్రా విశ్వవిద్యాలయ కన్వెన్షన్ ఈనెల 9, 10వ తేదీలో తిరుపతి పట్టణంలోని ఎస్వియూలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కన్వెన్షన్ రాష్ట్ర వ్యాపితంగా వివిధ యూనివర్సిటీల నుంచి ఎంపిక చేయబడిన విద్యార్థి ప్రతినిధులు హాజరవుతారాని పేర్కొన్నారు.

8న మెగా జాబ్‌మేళా : టిడిపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

ఈనెల 8న 40 ప్రముఖ కంపెనీలతో స్థానిక రూరల్ పరిధిలోని లింగాపురం వద్దనున్న ఎస్ఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో సిఎంఎస్ఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర నాయకులు సిఎం సురేష్ నాయుడు తెలిపారు. స్థానిక పాత బస్టాండ్ పిఎన్ఆర్ కాంప్లెక్స్ అన్న క్యాంటీన్ ప్రాంగణంలోని తన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రూ.5000 ఇచ్చి వాలంటీర్లను నియమించుకోవడం తప్ప నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని విమర్శించారు. వైసిపి పాలనలో కొత్త పరిశ్రమలు, కంపెనీలు రాకపోవడమేగాక ఉన్నవి కాస్తా పక్క రాష్ట్రాలకు తరలిపోవడంతో యువత నిరుద్యోగంతో అల్లాడుతోందన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి విఎస్ ముక్తియార్, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, నాయకులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.2 లక్షలు విరాళం

ప్రజాశక్తి - చక్రాయపేట

దాతలకు స్వామి చిత్రపటాన్ని అందిస్తున్న ప్రధాన అర్చకులు, ఎసి

జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండి వీరాంజనేయ స్వామి ఆలయంలో శాశ్వత అన్నదాన పథకానికి వేంపల్లి వాస్తవ్యులు లోమడ తిరుమలరెడ్డి ధర్మపత్ని చంద్రకళ వారి కుటుంబ సభ్యులు రూ.2,02,222 విరాళం ఇచ్చినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు. ఆలయ అర్చకులు కేసరి స్వామి, రాజస్వాములు అంజన్న సన్నిధిలో వారి కుటుంబ సభ్యుల పేరిట ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. దాత తిరుమలరెడ్డి మాట్లాడుతూ గండి క్షేత్రానికి వచ్చే భక్తులకు నిత్య అన్నదానం నిర్వర్తిస్తున్నందున తన వంతు విరాళం ఇవ్వడానికి ముందుకొచ్చానని తెలిపారు. అనంతరం ఆంజనేయ స్వామి చిత్రపటాన్ని అందజేశారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - చాపాడు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే ఎస్. రఘురామిరెడ్డి తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని కేశలింగాయపల్లెలో సోమవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్ళి అందుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నామన్నారు. సాగు నీరు సకాలంలో అందేలా చూస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరుతుందని వివరించారు. కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, వైస్ ఎంపిపి రఘురామిరెడ్డి, కౌన్సిలర్ ఎసికె సునీత, వెంకటరమణ, సుబ్బరాయుడు, రవి, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. **సింహాద్రిపురం :** అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సం క్షేమ పథకాలు మంజూరవుతాయని మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్నపూస రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సింహాద్రిపురం సచివాలయంలో సోమవారం 54 కొత్త పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఎం జగన్ చిత్ర పటానికి పాలాభి షేకం చేశారు. ఈ సం దర్భంగా రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అవ్వ తాతల పాలిట పెద్దకొడుకుగా జగన్ వ్యవహరిస్తూ, ప్రతి నెల ఒకటో తేదీనే వారి ఇంటి వద్దకు పింఛన్ డబ్బులు ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు జాఫర్, వైసిపి నాయకులు రాజగోపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి హరికిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక సదరం క్యాంపు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

పులివెందులలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో ఈనెల 5న, 7వ తేదీ ప్రత్యేక సదరం క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తహశీల్దార్ మహబూబ్ బాషా సోమవారం ప్రక టనలో తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక సదరం క్యాంపులను నిర్వహి స్తున్నామన్నారు. అర్హతగల వారు తమ పాత వికలత్వ సర్టిఫికెట్, ఆధార్, రేషన్ కార్డుతో వైద్యులను సంప్రదించాలన్నారు. శిబిరంలో వైద్యులు పరిశీలన అనంతరం సర్టిఫికెట్ అందజేస్తారన్నారు.

అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ముద్దనూరు : ముద్దనూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ముద్దనూరు, ఎర్రగుంట్ల, కొండాపురం మండలాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సోమవారం సిడిపిఒ ముంతాజ్ బేగం తెలిపారు. ముద్ద నూరులోని ఓబుళాపురం అంగన్వాడీ కేంద్రంలో సహాయకులు (ఒసి), కొండాపురం మండలం ఎస్.తిమ్మాపురంలో సహాయ కురాలు(ఒసి), ఎర్రగుంట్ల ప్రకాష్ నగర్ కాలనీలో కార్యకర్త (బిసి.సి) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 8 సాయంత్రం లోపు ముద్దనూరు ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

యుటిఎఫ్ డిమాండ్

గురుపూజోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్షులు విజయ్‌కుమార్, కార్యదర్శి మహేష్‌బాబు మాట్లాడుతూ జీవో 117 అమలుతో ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగం నిర్వీర్యం, మూడు నాలుగు తరగతిలో ఉన్నత పాఠశాలల్లో విలీనం చేయడం వలన ఉపాధ్యాయుల బోధనకు మరియు విద్యార్థుల సామర్థ్యాలకు మధ్య అంతరం ఏర్పడి సమతుల్యత దెబ్బతింటుందన్నారు. ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగిస్తూనే ఆరో తరగతి నుంచి పదవ తరగతి ప్లస్ టు ఒకచోట నిర్వహిస్తే విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతారన్నారు. ఉన్నత పాఠశాలల్లో సబ్జెక్టు ఉపాధ్యాయుల కొరత ఉందని సబ్జెక్టు ఉపాధ్యాయులు తగినంత మంది లేకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య దూరమవుతున్నదని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే డీఎస్సీని ప్రకటించి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి సిపిఎస్ రద్దుచేసి ఓ పి ఎస్ ను పునరుద్ధరిస్తానని చెప్పి నేడు పాత పెన్షన్ విధానానికి బదులుగా జిపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని కచ్చితంగా పాత పెన్షన్ విధానం పునరుద్ధరించే వరకు పోరాడుతూ ఉంటామని తెలిపారు. ఇప్పటికే రాజస్థాన్ కర్ణాటక తమిళనాడు చతిస్గడ్ తదితర రాష్ట్రాలు పాత పెన్షన్ పునరుద్ధరణకు సిద్ధపడి ముందుకు వెళుంటే మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం హామీ ఇచ్చి ఆ విషయంలో వెనక్కి తగ్గడం సరైనది కాదన్నారు. సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కట్ ఆఫ్ తేదీని 2014 ముందు ఐదు సంవత్సరాలు నియామకం పొంది ఉండాలనే నిబంధనను తొలగించి అందరిని రెగ్యులర్ చేయాలన్నారు. విద్యా రంగంలో పనిచేస్తున్న సిఆర్పిలు కంప్యూటర్ ఆపరేటర్లు కేజీబీవీలో పనిచేస్తున్న బోధన బోధ నేతర సిబ్బందిని మినిమం టైం స్కేల్ పరిధిలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 11వ పిఆర్సికి సంబంధించి పిఆర్సి బకాయిలు, డిఏ బకాయిలు చెల్లించకుండా వాయిదాల పద్ధతిలో 2027వ సంవత్సరం వరకు చెల్లిస్తామని చెబుతూ ప్రస్తుతం 12వ పిఆర్సిని ప్రకటిస్తున్నట్లు తెలియజేయడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. 11వ పిఆర్సిలోని బకాయిలను నాలుగు సంవత్సరాలలో 16 వాయిదాలలో చెల్లిస్తామనడం తగదన్నారు. 11వ పిఆర్‌సికి సంబంధించిన బకాయిలన్నీ ఏకకాలంలో చెల్లించిన తర్వాత 12వ పిఆర్సిని ప్రకటించాలని వారు తెలిపారు. పై సమస్యల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన ఉమ్మడి కడప జిల్లాలో సదస్సు నిర్వహిస్తున్నామని సదస్సు అనంతరం జరిగే కార్యాచరణలో ప్రతి ఉపాధ్యాయుడు హాజరై ఫ్యాప్టో కార్యాచరణను జయప్రదం చేయవలసిందిగా తెలియజేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులను వెంటనే ప్రకటించి వారికి పదోన్నతులు బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చి నేటికీ పరిష్కారానికి నోచుకోకపోవడానికి కూడా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అలాగే 98 డీఎస్సీలో మిగిలిపోయిన ఉపాధ్యాయులను వెంటనే నియామకం జరిపి ప్రాథమిక విద్యారంగాన్ని బలోపేతం చేయాలని తెలిపారు. నాడు నేడు పనులకు తగిన సమయము నిధులు సకాలంలో ఇవ్వకుండా ఉపాధ్యాయుల పై ఒత్తిడి తీసుకురావడం తగదని తెలిపారు.

- యుటిఎఫ్, కడప జిల్లా.

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పెద్దముడియం

వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మేడిదిన్నె వైద్యులు మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. చిత్తడి కారణంగా చిన్నపల్లిల్లో దగ్గు, కోల్డ్ వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పిల్లల ఆరోగ్యాల పట్ల అశ్రద్ధ వహించొద్దని హెచ్చరించారు. దోమ తెరలు తప్పక వాడాలన్నారు. సోమవారం నెమళ్లదిన్నె,పెద్ద పసుపుల, చిన్నపశువుల గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులు గ్రామంలో గుర్తించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించారు. చిన్న వ్యాధులకు చికిత్స అందించారు. ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని అంగన్వాడీ సెంటర్లలో ఒఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచామని హుస్సేన్ తెలి పారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

11 మందికి గాయాలు

ప్రజాశక్తి - పెద్దముడియం

సోమవారం ఉదయం జమ్మలమడుగు నుంచి చిన్నపసుపులకు కొంతమంది ప్రయాణికులతో వెళుతున్న ఆటో అదుపుతప్పి కల్వర్టును ఢీకొన్న సంఘటనలో అదే గ్రామానికి చెందిన పల్లె నరసింహారెడ్డి (74) మృతి చెందాడు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. నరసింహారెడ్డి తలకు తీవ్ర గాయంతో అధిక రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న ఎస్ఐ రామకృష్ణ వెంటనే ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో కడప రిమ్స్కి తరలించారు. ప్రమాదానికి అతివేగమే కారణమని ఎస్ఐ తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

దువ్వూరు : మండల పరిధిలోని నేలటూరు మెట్ట వద్ద సోమవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదంలో దువ్వూరుకు చెందిన అర్ధాకుల ఉదయ్‌కిరణ్ (19) అనే వ్యక్తి మృతి చెందగా, మరొకరు గాయపడ్డారు. ప్రొద్దుటూరులో పని ముగించుకుని దువ్వూరుకు వస్తుండగా నేలటూరు గ్రామం మెట్ట వద్ద రాగానే ప్రొద్దుటూరు నుండి ఆర్లగడ్డ వైపు వెళ్తున్న ట్రాక్టర్‌ను క్రాస్ చేసి వెళ్తుండగా, దువ్వూరు వైపు నుండి ఆటో ఎదురు ఢీకొంది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు.

ముద్దనూరు : ముద్దనూరు-కడప ప్రధాన రహదారిలోని కొత్తపల్లి గ్రామం వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ఆలమూరి పక్కీరయ్య (45) మృతి చెందగా ఒక మహిళ మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సిఐ నరేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. ముద్దనూరుకు చెందిన ఆలమూరి పక్కీరయ్య, భార్య భాను బైకులో ప్రొద్దుటూరు నుండి ముద్దనూరుకు వస్తున్నారు. ఎర్రగుంట్ల మండలం చిలమకూరు గ్రామానికి చెందిన భూమిరెడ్డి చెన్నకేశవరెడ్డి, భూమిరెడ్డి హరిశ్చంద్రరెడ్డి బైకులో మైలవరం గుర్రప్ప కోనలో జరిగే శుభ కార్యానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పక్కీరయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. పక్కీరయ్య భార్య భాను, చెన్నకేశవరెడ్డి, హరిశ్చంద్రరెడ్డి గాయపడ్డారు. వీరిని 108లో ప్రొద్దుటూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో పక్కీరయ్య మృతి చెందాడు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు. ముద్దనూరు-జమ్మలమడుగు ఘాట్ రోడ్డులో సిమెంట్ లారీ అదుపు తప్పి బోల్తా పడింది. బొందలకుంట గ్రామం వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా కొట్టింది.

నీట మునిగిన చిన్నపల్లె.. దెబ్బతిన్న రోడ్డు

చిన్నపల్లెలోకి చేరిన వర్షపునీరు

ప్రజాశక్తి - కొండాపురం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని చిన్నపల్లె గ్రామం నీట మునిగింది. ఈ గ్రామానికి పక్కగా గండికోట ప్రాజెక్ట్‌లో అంతర్భాగంగా తిమ్మాపురం చెరువు నిర్మించడంతో గ్రామంలో నుంచి నీరు బయటికి వెళ్లేవీల్లేదు. గత ఏడేళ్లుగా సమస్యను మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులకు చిన్నపల్లి గ్రామస్తులు స్వయంగా వెళ్లి విన్నవించుకున్నప్పటికీ చర్యలు చేపట్టలేదు. తమ గ్రామాన్ని గండికోట ప్రాజెక్టులో ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం చెల్లిం చాలని అనేక పర్యాయాలు ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి విన్నవించామని, సమస్య పరిష్కారం కాలేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు చిన్న పల్లె గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రక టించి పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

పంట పొలాల్లోకి వర్షపునీరు

సింహాద్రిపురం : రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు నీట మునిగాయి. శని, ఆదివారాల్లో 60.4 మిల్లీమీటర్లు, 48.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదైంది. గత రెండు నెలలుగా వర్షం లేకపోవడంతో సాగులో ఉన్న వేరుశనగ, పత్తి, ఆముదం, వంటి పంటలు వాడుదశకు చేరుకున్నాయి. ఈ పరిస్థితుల్లో భారీ వర్షం కురవడంతో పంట పొలాలు నీట మునిగాయి. చెక్‌డ్యాంలు పొంగిపొర్లుతున్నాయి.

వైభవంగా కోదండరామస్వామి ద్వితీయ వార్షికోత్సవం

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

నగిరిగుట్టలో వెలసిన శ్రీశ్రీ కోదండరామస్వామి, లక్ష్మణ, సీత, ఆంజనేయ, దేవాలయ ద్వితీయ వార్షి కోత్సవాన్ని కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండిస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఎట్టు వస్త్రాలతో స్వామివారిని అలం కరించారు. ముఖ్య అతిథులుగా సింహాద్రిపురం మండల వైసిపి ఇన్‌ఛార్జి వైఎస్ అభిషేక్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ ఎమ్మెల్సీ బిటెక్ రవి, జయ భరత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించాలి

పులివెందుల రూరల్ : పులివెందుల పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వివి నరసింహారెడ్డి కోరారు. కలె క్టర్ ఆదేశాల మేరకు సోమవారం అంబ కపల్లి రోడ్డులో త్రిసభ్య కమిటీ పరి శీలించారు. పట్టణంలో జరుగుతున్న రోడ్ల విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయుటకు తహశీల్దార్, మున్సిపల్ కమి షనర్, ఆర్అండ్‌బి ఇఇ వారి సిబ్బందితో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారు .త్రిసభ్య కమిటీ వారు క్షేత్రస్థాయిలో రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్అండ్‌బి వారు రోడ్డు విస్తరణకు ఇచ్చిన మార్కింగ్ మేరకు వాణిజ్య, ఇళ్ల యజమానులు వారే త్వరితగతిన తొలగించుకోవాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం జెసిబితో తొలగిస్తుందన్నారు. ఆ ఖర్చులను భవన యజమానుల నుంచి వసూలు చేస్తామన్నారు. మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్ కుమార్, శానిటరీ ఇన్ స్పెక్టర్ మురళీధర్, సర్వేయర్ సందీప్‌రెడ్డి పాల్గొన్నారు .

సమయపాలన పాటించాలి

పులివెందుల రూరల్ : హెల్త్ సెంటర్ సిబ్బంది సమయపాలన పాటించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తెలిపారు. బాకరాపురంలోని వైయస్ఆర్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను సోమవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమి షనర్ మాట్లాడుతూ రోగులకు అవస రమైన పరీక్షలు నిర్వహించి, వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలన్నారు. విధుల పట్ల నిర్లక్షం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుం టామని కమిషనర్ హెచ్చరించారు. బాకరాపురం, నగిరిగుట్ట హెల్త్ సెంటర్లలో మలేరియా, డెంగీ రాపిడ్ టెస్ట్‌లు ఉచితంగా చేస్తారని తెలిపారు. సిబ్బంది పాల్గొన్నారు.

తక్కువ ధరలకు జగనన్న స్మార్ట్ సిటీలో ఇళ్ల స్థలాలు

ప్రొద్దుటూరు : కొర్రపాడు రోడ్డు నాలుగు రోడ్ల సమీపంలోని జగనన్న స్మార్ట్ సిటీలో తక్కువ ధరకు ఇంటి స్థలాలు లభిస్తున్నాయని పేద మధ్య తరగతి కుటుంబికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి కోరారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగస్థులకైతే సెంటు రూ.4లక్షలు, ప్రైవేటు వారికైతే రూ.5లక్షలతో విక్రయానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వమే నేరుగా అమ్ముతోందన్నారు.

గుజ్జల మురళీకృష్ణకు ఘన సన్మానం

ప్రజాశక్తి - ఖాజీపేట

వైసిపి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్‌గా ఖాజీపేటకు చెందిన గుజ్జల మురళీకృష్ణ నియ మితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయనను ఆపార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎపిఐఐసి డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ ఒడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు చంద్రభాస్కర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ కొంగాని వెంకటరమణ, నాయకులు సాంబయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, బాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుజ్జల మురళీకృష్ణ మాట్లాడుతూ..రానున్న ఎన్నికల్లో వైసిపికి మండలంలో అత్యధిక మెజారిటీ తెప్పించడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు.

పోలా మృతి చేనేత కార్మిక సంఘానికి తీరని లోటు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలా రామాంజినేయులు మృతి చేనేత కార్మిక సంఘానికి తీరని లోటని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వీరనాల శివ నారాయణ తెలిపారు. స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో సోమవారం పోలా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ పోలా ఆదివారం అనారోగ్యంతో ధర్మవరం ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారన్నారు. ఆయన మృతి బాధాకరమన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు కొండయ్య, లక్ష్మి నారాయణ, కృష్ణ, సంజీవ రాయుడు, ఓబులేసు, వెంకటేశ్వర్లు, శంకర్ పాల్గొన్నారు.

భయాందోళనలో ముంపు వాసులు

ప్రజాశక్తి - కొండాపురం

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొండాపురం పునరావాస కాలనీ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఆదివారం కురిసిన వర్షానికి శ్రీశక్తి భవన్ సమీపంలోని పునరావాస కాలనీలో కొండ చేరియలు విరిగిపడ్డాయి. రాత్రి సమయంలో కొండ చరియలు విరిగి పడడంతో కాలనీలోని ప్రజలు భయాందోళనలతో గురయ్యారు. కొండచరియలు విరిగి తమ ఇళ్లపై పడి ప్రమాదం సంభవించే అవకాశం ఉందని, ప్రభుత్వం వెంటనే కొండ చర్యలు విరిగి పడకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లా ఆస్పత్రిలో సదరం కష్టాలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

జిల్లా ఆస్పత్రిలో సదరం ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలంటూ ప్రభుత్వం ప్రొద్దుటూరు, జమ్మలమడుగు తదితర ప్రాంతాల్లో తెలియజేయడంతో స్థానిక జిల్లా ఆస్పత్రికి పెద్ద ఎత్తున వృద్ధులు, విభిన్నప్రతిభావంతులు తరలి వచ్చారు. దాదాపు సాయంత్రం నాలుగు గంటల సమయం కావస్తున్నా ఒపిలో పెద్ద ఎత్తున బారులుదీరి నిలబడి ఉన్నారు. జిల్లా ఆస్పత్రిలో సరైన సౌకర్యాలు లేకపోవడం, అవ గాహన లేకపోవడంతో వీరికి కష్టాలు తప్పలేదు. జిల్లా ఆస్పత్రిలో ఒపి ఎన్‌రోల్‌మెంట్ చేసుకునే సిబ్బంది లేక అవస్థలు పడ్డారు. కలెక్టర్, అధికారులు స్పందించాలని వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు కోరుతున్నారు.

రసం పీల్చు పురుగు నివారణకు చర్యలు

ముద్దనూరు : పంటల్లో రసం పీల్చు పురుగు, తెల్లదోమ, పచ్చదోమ నివారణకు రైతులు తగిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి వెంకటకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని ఉప్పలూరు, కొలవలి గ్రామాల్లో ఖరీఫ్‌లో సాగు చేసిన కంది, కొర్ర, ప్రత్తి, సోయా చిక్కుడు పంటలను సోమవారం ఎఒ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంది పంటలో ఆకు తినే పురుగు ఆశించిందన్నారు. సోయా చిక్కుడు పంటలో రసం పీల్చే పురుగులు తెల్లదోమ, పచ్చ దోమ ఎక్కువ కనిపిస్తుందన్నారు. అక్కడక్కడ పల్లాకు తెగులు ఆశించిన మొక్కలు కూడా కనిపిస్తున్నాయని ఎఒ తెలిపారు. వీటి నివారణ చర్యలను రైతులకు ఆయన వివరించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

పులివెందుల టౌన్ : పట్టణ పరిధిలోని లీలావతి వృద్ధాశ్రమంలో సోమవారం అన్నదానం చేశారు. మరవ రామచంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన భార్య సుభద్ర కార్యక్రమం నిర్వహించారు. రంగనాయక స్వామి దేవస్థానం సభ్యులు దశరథరామిరెడ్డి, సోమేశ్వరమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

లింగాల ఎంపిపిగా రమాదేవి

ప్రజాశక్తి- లింగాల

కలెక్టర్ ఆదేశాల మేరకు వెలిగండ్ల గ్రామానికి చెందిన రమాదేవి ఎంపిపిగా సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. కడప జెడ్‌పి సిఇఒ సుధాకర్‌రెడ్డి ఎంపిడిఒ కార్యాలయంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇప్పట్ల ఎంపిటిసి అమృత రమాదేవి పేరు ప్రతిపాదించగా మిగతా సభ్యులు ఎన్నుకున్నారు రమాదేవి మాట్లాడుతూ మండలాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ఇందుకు ఎంపిటిసిలు, అధికారులు సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, డిటి శ్రీ భవన్‌రెడ్డి పాల్గొన్నారు.

8 నుంచి మండల స్థాయి పోటీలు

జమ్మలమడుగు రూరల్ : ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 8 నుంచి నిర్వహిస్తున్నామని ఆసక్తిగలవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పిఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, మండల కన్వీనర్ పివి రమణారెడ్డి, సి.మురళి సంయుక్తంగా తెలిపారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ జిల్లా పరిషత్, ఎయిడెడ్, కెజిబివి, ప్రయివేట్ పాఠశాలల క్రీడాకారులు పాల్గొనవచ్చన్నారు. ఈనెల 6సాయంత్రంలోపు కన్వీనర్ వద్ద పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 73820 75809ను సంప్రదించాలన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం,
వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం
ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు
43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టీచర్స్‌డే శుభాకాంక్షలు
భవ్య
కమలాపురం, వైఎస్ఆర్ కడప జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం,
వికాసం పెంచే ప్రజాశక్తి దినపత్రిక, ప్రతి అక్షరం ప్రజల పక్షం
అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా
ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
ఎన్. భరత్‌కుమార్ M.Tech.,M.I.E., డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
సి.గోవర్ధన్ B.Tech., అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
కె.కళ్యాణ్‌కుమార్‌రాజు B.Tech., అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్
M.I.Sub-Division, RAYACHOTY.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
43వ వసంతంలోకి అడుగుపెట్టిన ప్రజాశక్తికి, పాఠకులకు, సిబ్బందికి శుభాకాంక్షలు... మరియు మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు టీచర్స్‌డే శుభాకాంక్షలు...

ఎస్.వి.దీప్తి 586/600
ఎమ్.చక్రధర్ 581/600
మా ప్రత్యేకతలు :
❖ ఆంగ్లభాషా పటుత్వం కొరకు వినూత్న పద్ధతులు.
❖ మ్యాథ్స్, సైన్స్‌లో ప్రత్యేకమైన గ్రేడెడ్ సిలబస్.
❖ దేశభక్తిని పెంపొందించేందుకు ఎన్‌సిసి వింగ్ కలిగి ఉండటం.
❖ క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన.
జాన్స్ హైస్కూల్ (ఇంగ్లీషు మీడియం)
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రక్కన, జమ్మలమడుగు.
కరస్పాండెంట్: ఎ.రవిశేఖర్, M.A.,M.Ed.,M.Phil.,
సెల్: 9182377734.

నరసింహామూర్తి
ఉపాధ్య ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత

నీటిని విడుదల చేస్తున్న కలెక్టర్, ఎమ్మెల్యే

వెలిగల్లు నుంచి నీరు విడుదల

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వెలిగల్లు నుంచి సాగునీరు విడుదల చేశామని కలెక్టర్ గిరీష పేర్కొన్నారు. సోమవారం లక్కిరెడ్డిపల్లి మండలం, కాలాడివాండ్లపల్లెలో వెలిగల్లు ప్రాజెక్టు కుడి కాలువ నుంచి ఆఫ్‌టెక్‌వాల్ ద్వారా కలెక్టర్, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సాగు, తాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి ప్రాంత రైతులు, ప్రజల కోరిక మేరకు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేశామన్నారు. మూడు నెలల పాటు వెలిగల్లు ప్రాజెక్టు నుంచి టిఎంసి నీరు విడుదల చేస్తామన్నారు. రైతులందరూ నీరు వృథా చేయకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు. లక్కిరెడ్డిపల్లి ప్రాంతంలో ఎక్కువగా వరి, వేరుశనగ, పొద్దుతిరుగుడు, మొక్కజొన్న, టమోటా వంటి పంటలు పండించడం వల్ల ఈ ప్రాంత రైతుల కొరకు వెలిగల్లు కుడికాలువ నుంచి బొంతిరాళ్లకుంట, దిన్నెపాడు, కోమిటి వాండ్లచెరువులకు సంబంధించి టిఎంసి నీరు విడుదల చేశామన్నారు. ఈ ప్రాంతంలోని రైతులందరూ వివిధ పంటలు సాగు చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ విశ్వనాథరెడ్డి, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాసులు, ఇఇ శ్రీనివాసులురెడ్డి, డిఇలు శిరీష్ కుమార్, ప్రతాప్, ఎఇ పావని, జడ్‌పిటిసి రెడ్డయ్య, సర్పంచులు, ఎంపిటిసి పాల్గొన్నారు.

'ఆదిత్య'లో ఓరియంటేషన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సర విద్యార్థులకు సోమవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులను, తల్లిదండ్రులను ఆహ్వానించానారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఇంజనీరింగ్ విద్యార్థుల ఆవశ్యకతను వివరించారు. చంద్రయాన్-3 లాంచింగ్ విజయంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన శాస్త్రవేత్తలే ప్రముఖ పాత్రను పోషించారని తెలుపుతూ వారిలో చాలామంది సాధారణ ఇంజినీరింగ్ కళాశాలలో చదివిన వారే ఎక్కువగా ఉండటం గమనించ దగ్గ విషయమన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని వివరించారు. డాక్టర్ ఏ విజయ్ భాస్కర్ నాయుడు హ్యుమానిటీస్ అండ్ బేసిక్ సైన్సెస్ హెచ్ ఓ డి మాట్లాడుతూ జేఎన్టీయూ అనంతపురం క్రొత్తగా విడుదల చేసిన అకాడమిక్ రెగ్యులేషన్స్ గురించి విపులంగా తల్లిదండ్రులకు, విద్యార్థులకు తెలియజేశారు. డాక్టర్ వివిఎన్ భాస్కర్ గారు మెకానికల్ హెచ్ఒడి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్య యొక్క ప్రాముఖ్యత వివిధ ఇంజినీరింగ్ విభాగాలలో ఉన్నటువంటి అప్లికేషన్స్ వివరించారు వివిధ రంగాలలో ఉన్నత స్థాయిలలో స్థిరపడిన ప్రముఖులు వారు ఎంచుకున్న ఇంజనీరింగ్ విభాగాలను గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల హెచ్ఒడిలు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ మరియు టీచర్స్‌డే శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు టీచర్స్‌డే శుభాకాంక్షలు

కె.వెంకటేశ్వర్లు
ప్రధానోపాధ్యాయులు,
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,
పాత చిట్వేల్ ప్రాథమిక పాఠశాల.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ తాజా, పసందైన వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
కె.ఓబులేసు
మండల విద్యుత్‌శాఖ అధికారి,
కొండాపురం.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ మరియు టీచర్స్‌డే శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు
ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు మా సిబ్బందికి టీచర్స్‌డే శుభాకాంక్షలు
జి.లిల్లమ్మ, ఎంఇఓ-1
వల్లూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.
పి.విజయారెడ్డి, ఎంఇఓ-2
వల్లూరు మండలం, వైఎస్ఆర్ కడప జిల్లా.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ మరియు టీచర్స్‌డే శుభాకాంక్షలు

ఎస్.హైమావతి, M.Sc.,Psychology, కరస్పాండెంట్
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు...
ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, మరియు అధ్యాపకులకు టీచర్స్‌డే శుభాకాంక్షలు

శ్రీ షిరిడిసాయి జూనియర్ కాలేజి
శ్రీ షిరిడిసాయి డిగ్రీ కాలేజి
కె.సంజీవరెడ్డి, M.A.,T.P.T., ప్రిన్సిపాల్
కె.వి.సుదర్శనమ్మ, Msc, M.Ed., ప్రిన్సిపాల్
కాపువీధి, పలగాడి మసీదు ప్రక్కన, జమ్మలమడుగు. సెల్: 9948292141, 9154450353.

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ మరియు టీచర్స్‌డే శుభాకాంక్షలు
ప్రతి అక్షరం-ప్రజల పక్షం అనే నినాదంతో ప్రజాశ్రేయస్సే పరమావధిగా, వాస్తవాలను వెలుగులోకి తెస్తూ, నినదిస్తూ నేడు 43వ వసంతంలోకి అడుగిడుతున్న ప్రజాశక్తి దినపత్రిక విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు...
ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు మా సిబ్బందికి టీచర్స్‌డే శుభాకాంక్షలు
కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం
విద్యార్థిని విద్యార్థులు మరియు సిబ్బంది
చిట్వేల్ మండలం, అన్నమయ్య జిల్లా.